# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 330 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 13-1 -2025 | వెల : .రూ. 5.00




## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టులు మృతి
- రక్తంతో తడుస్తున్న దండకారణ్యం

**రాయ్‌పూర్:జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్లు కొనసాగుతున్నాయి. బీజాపూర్ జిల్లాలో ఆదివారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో ఆదివారం

-మిగతా 2 లో



# ఎన్నికలప్పుడే రాజకీయాలు

### పార్టీలు వేరైనా రాష్ట్ర ప్రయోజనాలే మిన్న

- కేంద్రాన్ని ఒప్పించి అభివృద్ధి ప్రణాళికలకు అనుమతులు ఇప్పించండి
- విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి
- అక్కడి నుంచే నాయకులు పుట్టుకురావాలి
- ఉనిక పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్**
ఎవరు ఏపార్టీలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాల వద్దకు వచ్చేసరికి ఏకం కావాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడు నుంచి ఈ సంప్రదాయాన్ని మనం అందిపుచ్చుకోవాలని చెప్పారు. జల్లికట్టు విషయంలో ఇబ్బంది వస్తే, పార్టీలకు అతీతంగా అక్కడి రాజకీయనేతలు అంతా ఐక్యమై సమస్యను పరిష్కారం చేసుకున్నారని గుర్తుచేశారు. ఆ రాష్ట్రం నుంచి 39 మంది ఎంపీలు

-మిగతా 2 లో



## రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు

- రైతుల్ని ఈ ప్రభుత్వం నట్టేట ముంచింది :మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్‌రావు
- రాష్ట్రపతి పాలన పెట్టాలని కేంద్రానికి సూచన

**సిద్ధిపేటజనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రైతుల్ని ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందని, సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని, రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదని, బహిరంగ చర్చకు తాను

-మిగతా 2 లో



## ఐదేండ్లలో పాలమూరు సమగ్రాభివృద్ధి

- 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తాం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తాం
- భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మహబూబ్‌నగర్ జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఐదేండ్లలో పాలమూరును సమగ్రాభివృద్ధి

-మిగతా 2 లో



## రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల

### - 26 నుంచి ప్రారంభం

**హైదరాబాద్**
సంక్రాంతి పండుగకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపికబురు అందించింది. రైతు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈనెల 26 నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయనున్నట్టు ఈమేరకు ఆదివారం వ్యవసాయ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు రూ.12వేలు ఇస్తున్నట్టు పేర్కొంది. భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు

-మిగతా 2 లో



## కౌశిక్ రెడ్డి VS సంజయ్..

- అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, సంజయ్‌ల మధ్య వాగ్వాదం
- దుర్భాషలాడుకుంటూ ఒకరినొకరు తోసుకున్న వైనం
- అడ్డుకున్న మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు..
- కౌశిక్‌రెడ్డిని బలవంతంగా బయటకు పంపిన పోలీసులు
- రసాభాసగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ మీటింగ్

**కరీంనగర్**
సంక్షేమ పథకాల అమలుపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్షాసమావేశం రసాభాసగా మారింది. జగిత్యాల ఎమ్మెల్యే

-మిగతా 2 లో

## స్వల్పదూరంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు

### -ఇస్రో ప్రకటన



**శ్రీహరికోట**
నింగిలో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్రహాలు అత్యంత సమీపానికి చేరుకున్నాయని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) ప్రకటించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టింది. తాజాగా వీటిని 15 మీటర్ల సమీపానికి తీసుకొచ్చి..

-మిగతా 2 లో

## మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి

- ఆదివారం రాత్రి 7.40 గంటలకు మరణించినట్టు నిమ్స్ వైద్యులు ధృవీకరణ



**హైదరాబాద్**
నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం (72) అనారోగ్యంతో కన్నుమూశారు. డయాబెటిస్, హైపర్‌టెన్షన్, క్రానిక్ కిడ్నీ డిసీజ్ తదితర మల్టీపుల్ వ్యాధులతో బాధపడుతున్న ఆయన గత నెల 22న నిమ్స్‌లో చేరారు. మొదట్లో ఆయన శరీరం వైద్యానికి సహకరించినా ఆ తర్వాత

-మిగతా 2 లో

# ఎన్నికలప్పుడే రాజకీయాలు..

(మొదటి తరువాయి)

వేర్వేరు పార్టీల నుంచి పోటీచేసి, విజయం సాధించినా, వారంతా పార్లమెంటులో తమ మాతృభాష తమిళంలోనే ప్రమాణస్వీకారాలు చేశారని చెప్పారు. అలాంటి స్ఫూర్తిని తెలుగు ప్రజలు, రాజకీయనాయకులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగరరావు 'ఉనిక' పేరుతో రాసిన ఆత్మకథ పుస్తకాన్ని ఆదివారంనాడిక్కడి ఓ హోటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఒడిశా గవర్నర్ కే హరిబాబు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజరుకుమార్, రాష్ట్రమంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, సీనియర్ జర్నలిస్ట్ కే రామచంద్రమూర్తి, ఎమ్మెస్కో ప్రచురణ సంస్థ అధినేత విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా రాజకీయపార్టీల పాతతరం నాయకులు పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఈ తరహా కార్యక్రమాలు విరివిగా జరగాలని ఆకాంక్షిస్తూ పుస్తక రచయిత చెన్నమనేని విద్యాసాగరరావును ప్రత్యేకంగా అభినందించారు. తన 35 ఏండ్ల రాజకీయ జీవితంలో ఆదర్శంగా తీసుకున్న నాయకులందర్నీ ఒకే వేదిక మీద కలిసే అవకాశం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాజకీయాల్లో కార్పొరేటర్‌గా గెలిస్తేనే వివిధ ఆరోపణలు ఎదుర్కోవడం సర్వసాధారణంగా మారిందనీ, కానీ ఐదు దశాబ్దాలు రాజకీయ జీవితం గడిపిన విద్యాసాగరరావు ఎలాంటి మరక లేకుండా ఆదర్శవంతంగా ప్రజలకు చేరువ అయ్యారని ప్రశంసించారు. ఉస్మానియా యూనివర్సిటీ రాజకీయాల్లో జార్జిరెడ్డి, విద్యాసాగర్‌రావు నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడ్డారనీ, కానీ ప్రస్తుతం ఆ యూనివర్సిటీలు ఉనికి కోల్పోయేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థులు రాజకీయాల్లో ఉండటం అవసరమని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులు ముందుండి పోరాటాలు చేశారనీ, వారు రాజకీయాల్లో క్రియాశీలంగా ఉండాలని తాను కోరుకుంటానని చెప్పారు. అక్కడి నుంచే రాష్ట్ర నేతలు ఎన్నిక కావాలనీ, అప్పుడే సమర్థవంతమైన నాయకత్వం వస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లే నేడు పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని అన్నారు. కేవలం ఏదో ఒక పదవి కోసం పార్టీలు మారుతున్నారనీ, దీనిపై తానింతకు మించి మాట్లాడటం సముచితం కాదని తెలిపారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన రాజకీయాలు చేస్తేనే పార్టీలకు కట్టుబడి ఉంటారనీ, రాష్ట్రంలో ఆ తరహా రాజకీయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అంటే ప్రతిపక్షం, పాలక పక్షం కాదనీ, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వమని వివరణ ఇచ్చారు. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపించడం ప్రతిపక్షం ప్రధాన పాత్ర అనీ, కానీ కాల క్రమంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటులో పాలక పక్షానికి, ప్రతిపక్షానికి మధ్య ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు కమ్యూనిస్టులు, బీజేపీ, ఇతర పార్టీల నాయకులు జోక్యం చేసుకొని సలహాలు, సూచనలు ఇస్తూ, సభా సాంప్రదాయాలను కొనసాగించేవారని గుర్తుచేసుకున్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు ఆ స్ఫూర్తితోనే పనిచేస్తుందనీ, 13 నెలల్లో ఇప్పటి వరకు అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష సభ్యుల్లో ఏ ఒక్కరినీ బహిష్కరించలేదని చెప్పారు. గోదావరి జలాల కోసం అప్పట్లో సీహెచ్ విద్యాసాగరరావు పాదయాత్ర చేశారనీ, దానికి కొనసాగింపుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తీసుకువచ్చారని ఉదహరించారు. అయితే గోదావరి జలాల వినియోగం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదనీ, వాటిని సాధించేందుకు మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగరరావు సలహాలు, సూచనలు తమకు ఎంతో అవసరమని అన్నారు. మహారాష్ట్రలో ముంపుకు గురయ్యే భూములకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడమని తానే గతంలో కోరానని గుర్తుచేశారు. తుమ్మిడి హెట్టి దగ్గర భూసేకరణ కోసం ఆయన సహకారాన్ని తీసుకుంటామని చెప్పారు. భేషజాలు లేకుండా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరినైనా కలిసి, సహకారం తీసుకుంటానని స్పష్టంచేశారు. రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడం కోసం సహకరించాలని తాను ప్రధాని మోడీని కోరానని తెలిపారు. రాష్ట్రంలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తుందనీ, ఆ నగరం విశ్వనగరంగా మారాలంటే రీజినల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ కావాలన్నారు. తెలంగాణకు తీర ప్రాంతం లేదు కాబట్టి డ్రైపోర్టు కావాలనీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందనీ, తాము అమరావతితో పోటీ పడట్లేదనీ, న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ నగరాలతో పోటీ పడతామని వివరించారు. దానికోసం మెట్రో రైల్‌కు అనుమతులు తెచ్చుకోవాల్సి ఉందన్నారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం ఉన్నా, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ప్రధాని మోడీ మెట్రోరైళ్లకు సహకారాన్ని అందించారని గుర్తుచేశారు. ఈ విషయాల్లో ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభావితం చేయగలిగిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర మంత్రులు బండి సంజరు, జీ కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత వినోద్‌కుమార్ వంటి నాయకులు పార్టీలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. వచ్చే కేంద్ర మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రోకు అనుమతి ఇస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం కోసం 75 ఐటీఐలను ఐటీసీలు మారుస్తున్నామన్నారు. రూ.2,100 కోట్లతో టాటా సంస్థ యువతకు శిక్షణ, ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కోసం వివిధ మార్గాల్లో రూ.600 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశామనీ, ఈ ఏడాది జూన్ రెండవ తేదీలోపు యూనివర్సిటీ భవన నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలంపిక్స్‌లో పతకాలు తేలేకపోయిందనీ. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచే బంగారు పతకాలు తేవడం ప్రారంభంకావాలని కోరుకుంటూ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# కౌశిక్‌రెడ్డి VS సంజయ్

(మొదటి తరువాయి)

డాక్టర్ సంజయ్ ప్రసంగిస్తుండగా.. 'నువ్వు ఏ పార్టీయో ముందు చెప్పు' అంటూ హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అడ్డుకున్నారు. అందుకు 'నేను కాంగ్రెస్ పార్టీయే' అంటూ బదులివ్వగా కౌశిక్‌రెడ్డి అభ్యంతరం తెలపడంతో ఇరువురి మధ్య మాటలతూటాలు పేలాయి. ఒక దశలో ఇద్దరూ ఒకరినొకరు తోసుకుంటూ దుర్భాలాడుకున్నారు. పరిస్థితి చేయిదాటిపోకుండా వెంటనే ముగ్గురు మంత్రులు, ఇతర సహచర ఎమ్మెల్యేలు అడ్డుకుని పోలీసుల చేత కౌశిక్‌రెడ్డిని బయటకు పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది. రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కరీంనగర్ కలెక్టరేట్‌లో కార్యాచరణ ప్రణాళిక– సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు సహా అధికార, విపక్షపార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

సమావేశ ప్రారంభంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రసంగం ప్రారంభించగానే.. పక్కనే ఉన్న బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి %ొ%'ముందు నువ్వు ఏ పార్టీయే చెప్పాలి' అని ప్రశ్నించారు. ఇందుకు బదులిస్తూ 'నేను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేను' అని సంజయ్ సమాధానం ఇవ్వగా కౌశిక్‌రెడ్డి అభ్యంతరం తెలిపుతూ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. ఒక దశలో పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ ఒకరినొకరుతోసుకుంటూ 'నువ్వెంతరా..! అంటే నువ్వెంతరా!' అనుకుంటూ బూతుపురాణం అందుకున్నారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సైతం కౌశిక్‌రెడ్డిని వారించే ప్రయత్నం చేశారు. చివరికి ఆయనను బయటకు తీసుకెళ్లారు.

అధికారులు, పోలీసులకు కౌశిక్‌రెడ్డి వార్నింగ్

'బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేనని చెప్పుకుంటున్నారు. మా పార్టీ తరుపున గెలిచి కాంగ్రెస్ తరుపున మాట్లాడితే మేం చూస్తూ ఊరుకోవాలా?' అంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. రివ్యూ సమావేశం నుంచి బయటకొచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా రూ.15వేలకు బదులు రూ.12వేలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయాలు ప్రశ్నించేందుకు వచ్చిన తనను అడ్డుకుంటారా? అంటూ అధికారులకు, పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. 'మీకు జీతాలు పెంచింది. వాహనాలు సమకూర్చింది. స్టేషన్లను ఫైవ్‌స్టార్‌లా తీర్చిదిద్దింది కేసీఆర్ అన్న సంగతి మరిచిపోయారా?. మరో మూడేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. అప్పుడు ప్రతికారం తీసుకోవాల్సి వస్తుంది'అంటూ హెచ్చరించిన తీరు, రివ్యూ మీటింగ్‌లో సంజయ్‌పై తూలిన మాటల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.

కౌశిక్ వ్యవహారంపై తీవ్ర అసహనం

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి స్వయంగా బంధువు, సోదరుడైన రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలోనే దూకుడు ప్రదర్శించారు. అధికారికంగా జరుగుతున్న సమీక్షా సమావేశంలో పార్టీల ఫిరాయింపుల విషయాలను ప్రస్తావనకు తీసుకురావడంతో మీటింగ్ కాస్త పొలిటికల్ వార్‌గా మారింది. కౌశిక్‌ను బయటకు పంపిన తరువాత మీటింగ్ రసాభాసపై మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు స్పందించారు.

# ఐదేండ్లలో పాలమూరు సమగ్రాభివృద్ధి

(మొదటి తరువాయి)

చేస్తామని, ఇందుకోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ఆదివారం మల్లు భట్టి విక్రమార్క నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించి సుమారు రూ. 89.41 కోట్ల నిధులతో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభం, ఐదు విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపనలు చేశారు. డిప్యూటీ సీఎంకు జిల్లా ముఖద్వారం వద్ద నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కూచికుల్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. తిమ్మాజిపేట, మరికల్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. పొదిరెడ్డిపల్లిలో విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు తాగు, సాగు నీరు అందించటం కోసం కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కనూ వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రజా ప్రభుత్వం వెనుకాడదన్నారు. రూ. 38వేల కోట్లతో మొదలుపెట్టిన పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి నిర్వాసితులకు అన్యాయం చేసిందన్నారు. భూసేకరణ నిధులను ప్రాధాన్యత క్రమంలో నిర్వాసితులకు తమ ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీని అమలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తుందని చెప్పారు. మహిళలకు ఐదేండ్లలో లక్షకోట్లు వడ్డీ లేని రుణాలను అందిస్తామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర, చేన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి 12 వేలకు పెంచుతూ రైతులకు అందించబోతున్నట్టు తెలిపారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమం ఈనెల 26 నుంచి మొదలు కాబోతుందని చెప్పారు. విద్యుత్ శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కోసం 1912 నెంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్నట్టు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

ఉదయం భద్రతా సిబ్బంది బృందం యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపడుతుండగా కాల్పులు జరిగాయని బస్తర్ ఐజీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో జిల్లా భద్రతా బలగాలు (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది పాల్గొన్నారని వివరించారు. ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు పలు ఆయుధాలు, పేలుడుపదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించారు. గతేడాది వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 219 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో 12 రోజుల వ్యవధిలో 12 మంది మావోయిస్టులను ప్రభుత్వం మట్టుబెట్టింది. దండకారణ్యంలో రక్తమోడుతున్న తీరుతో అడవిపుత్రుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు

(మొదటి తరువాయి)

సిద్ధమని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం గుండు సున్న అని, కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు ఇవ్వలేదని నిలదీయాలని రైతులకు సూచించారు. కనపడ్డ దేవుళ్లందరి మీద ఒట్టు పెట్టి రైతు రుణమాఫీ అన్నాడు.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా రైతులు తిడుతున్నారన్నారు. ప్రజల దృష్టి మళ్లించడానికి సీఎం హింస రాజకీయాలు చేస్తున్నారన్నారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని, పోలీసులే ప్రోత్సహిస్తున్నట్టు కనిపిస్తుందన్నారు. కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇండ్లమీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారన్నారు. ముఖ్యమంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్టుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారని, తమ ఓపికను బలహీనంగా తీసుకోవద్దని, ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని, రాష్ట్రపతి పాలన పెట్టయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని కేంద్రాన్ని కోరారు. మతకలహాలు కూడా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుకు హుస్సేన్, గుండు భూపేష్, కొండం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పదూరంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు

(మొదటి తరువాయి)

ఆపై 3 మీటర్లకు ఈ దూరాన్ని తగ్గించింది. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి రెండు ఉపగ్రహాలను సురక్షితమైన దూరానికి జరిపినట్టు పేర్కొన్నది. ఈ డేటాను విశ్లేషించిన తర్వాత డాకింగ్ ప్రక్రియ చేపడతామని ఇస్రో ప్రకటించింది. అంతకు ముందు స్పేడెక్స్ ఉపగ్రహాల చిత్రాలను కూడా ఎక్స్‌లో పోస్టు చేసింది. ఆదివారం తెల్లవారు జామున 3.10 సమయంలో తొలుత ఈ ఉపగ్రహాలను 105 మీటర్ల దగ్గరికి చేర్చారు. అనంతరం అవి చేతులు కలపడానికి సిద్ధంగా ఉన్నాయని ఇస్రో పేర్కొన్నది. నింగిలో డాకింగ్ కోసం జంట స్పేడెక్స్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. అవి 'హోల్డ్' దశలో ఉన్నాయి. ఎస్‌డీఎక్స్01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) అనే ఈ రెండు ఉపగ్రహాలను గతనెల 30న పీఎస్‌ఎల్వీ రాకెట్ ద్వారా 475 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెట్టిన సంగతి విధితమే. 7, 9 తేదీల్లో వీటిని అనుసంధానం (డాకింగ్) చేసేందుకు నిర్ణయించినప్పటికీ.. వివిధ కారణాలతో అది వాయిదాపడింది. ఆ ప్రక్రియ ఇప్పుడు జోరుగా సాగుతున్నది.

## మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి

(మొదటి తరువాయి)

వెంటిలేషన్‌పై ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. క్రమంగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం రాత్రి 7.40 గంటలకు మరణించినట్టు నిమ్స్ వైద్యులు ధృవీకరించారు. 1996,1999,2004లో టీడీపీ నుంచి 2009లో కాంగ్రెస్ నుంచి విజయం సాధించారు. 2014లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన ప్రస్తుతం రాజీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, భట్టి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాయకులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు.

## రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల

(మొదటి తరువాయి)

రైతుభరోసా సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతుభరోసా నుంచి తొలగించింది. ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతుభరోసాకు అర్హులు అని ప్రకటించింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతుభరోసా సహాయం రైతుల ఖాతాలో జమ చేయాలని నిర్ణయించింది. రైతుభరోసా పథకం వ్యవసాయశాఖ సంచాలకులు ద్వారా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది. ఎన్ఐసీ, ఐటీ భాగస్వామిగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. జిల్లా కలెక్టర్లకు పథకం అమలు, ఫిర్యాదులతోపాటు వాటిని పరిష్కరించే బాధ్యతను అప్పగించింది. వ్యవసాయశాఖ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. రైతు భరోసా పథకం ఉత్తర్వులు తెలుగులో జారీ చేయడం విశేషం.

## తెలుగు పంచాంగం 13/1/2025, సోమవారం

**సమయ సమాచారం**
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:57
తిథి
శుక్ల పక్ష త్రయోదశి
ప్రారంభం: జనవరి 12 ఉదయం 11:38
ముగింపు: జనవరి 13 మధ్యాహ్నం 1:28
నక్షత్రం
రోహిణి
ప్రారంభం: జనవరి 12 ఉదయం 7:58
ముగింపు: జనవరి 13 ఉదయం 9:43
**శుభ సమయాలు**
అమృతకాలం: సాయంత్రం 3:20 నుండి 4:55 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 8:11 నుండి 9:34 వరకు
యమగండం: ఉదయం 10:56 నుండి 12:19 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:33 నుండి 9:14 వరకు
మధ్యాహ్నం 12:42 నుండి 1:24 వరకు
వర్జ్యం: ఉదయం 8:12 నుండి 9:46 వరకు
**పండితుల సూచన**
సోమవారం రోజున పార్వతీ పరమేశ్వరుల పూజ విశేష ఫలితాలను ఇస్తుంది. ప్రత్యేకంగా శివలింగానికి అభిషేకం, బిల్వపత్రాలు సమర్పణ, మరియు ఉపవాసం పాటించడం శుభప్రదం. ఈ రోజు త్రయోదశి కావున ప్రదోష వ్రతం ఆచరించడం విశేషమైంది. సాయంత్రం ప్రదోష సమయంలో శివారాధన చేయడం అన్ని అఘమాల నుండి విముక్తిని కలిగిస్తుంది. దానం, ధర్మకార్యాలు చేయడం ద్వారా శాంతి, సమృద్ధి లభిస్తాయి.

## ఎక్వాయిపల్లి ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**కడ్తాల్,జనవరి 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో ప్రేమియిర్ లీగ్ ను ప్రారంభించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవికాంత్ గౌడ్, ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ తమ తండ్రి గారైన అమనగల్ మాజీ ఎంపీపీ పాలకుర్ల బుగ్గయ్య గౌడ్ జ్ఞాపకర్థం మొదటి మరియు ద్వితీయ విజేతలకు నగదు బహుమతిని అందజేస్తున్నట్లు తెలిపారు అదే విదంగా ఎక్వాయిపల్లి రాయల్ ఛాలెంజర్స్ టీం కు జెర్సీ లు సమాకూర్చినట్లు తెలిపారు ప్రతి సంవత్సరం సంక్రాతి పండగను పురస్కరించుకొని గ్రామంలో యువతకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. క్రీడలు మానసిక మరియు శరీరక బలానికి దోహదం చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు కరుణాకర్, సుమన్, వెంకటేష్, మధు,రమేష్, ఆంజనేయుల్లు, మల్లేష్, మహేష్, నిర్వాహకులు మధు, సురేష్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం



**కడ్తాల్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ పట్టణంలోని అతి ప్రాచీనమైన చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం చూడముచ్చటగా, అంగరంగ వైభవంగా వేద మంత్రోచ్ఛారణల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ స్వామివారి కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు తిరుణగిరి వంశస్తులు స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. ఈ కళ్యాణంలో ప్రధాన అర్చకులు శ్రీధర్ పంతులు, వేణు పంతులు కళ్యాణ తంతును పూర్తి చేశారు.. ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తలు బాచిరెడ్డి వెంకటరెడ్డి, గుద్దేటి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు, గూడూరు సాయి రెడ్డి, హనుమా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ వార్డు సభ్యులు రామచంద్ర్ హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వచ్చిన భక్తులకు అండేకర్ రాఘవేందర్ బ్రదర్స్ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు లింగం, గంజి అంజయ్య, పిసి, కిరణ్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**ఎల్బీనగర్ జనవరి 12( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
బడంగ్పేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టీ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మరియు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు రమాదేవి, బాలాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస గుప్తా తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు




**ఊర్కొండ, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఊర్కొండ మండల పరిధిలో నవభారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్, హెల్త్, గేమ్ అండ్ రూలర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరుకున్నాల మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో యువత, పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ మరియు కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని, అతని బోధనలు మన జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా యువత క్షేత్రస్థాయిలో విశేష ప్రగతి సాధించగలరని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్ పాష, మహబూబ్‌నగర్ పార్టీ కౌన్సిలింగ్ మెంబర్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కోరుకొండ గ్రామ టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ గౌడ్, బ్రహ్మచారి సందీప్ కుమార్, మాజీ సర్పంచ్ మేకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి రాష్ట్ర ప్రజలకు, రైతులకు, మరియు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. కె.వి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ నూతన క్రాంతి అని అర్థం, ఈ పండుగను తెలంగాణలో మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. తెలుగు పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటారని, ధనుర్మాసంలో వచ్చే సంక్రాంతి పండుగ అత్యంత ప్రాముఖ్యమైనదని అన్నారు.
సంక్రాంతి పండుగ భారతదేశంలోనే అత్యంత ప్రాముఖ్యమైన పండుగలలో ఒకటని, ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, మరియు తెలంగాణ రాష్ట్రాలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటాయని కె.వి.ఎన్. రెడ్డి అన్నారు. ఈ పండుగ సందర్భంగా, రైతులు మరియు ప్రజలు సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు



**చారకొండ, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జూపల్లి గ్రామ ప్రజలకు, కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు మరియు వెల్దండ మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు పాటు ఘనంగా జరుపుకుంటారని, ఈ పండుగ భోగి, మకర సంక్రాంతి, కనుమ రోజులుగా విభజింపబడి ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పండుగ భారతదేశంలో అత్యంత ప్రాముఖ్యమైన పండుగలలో ఒకటని, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారని చెప్పారు. సంక్రాంతి అంటే “క్రాంతి” అని అర్థం, ఈ పండుగను పల్లె ప్రజలు పెద్ద ఉత్సాహంతో మూడు రోజులు పాటు పతంగులు ఎగరవేస్తూ, ఆనందంగా జరుపుకుంటారని జూపల్లి భాస్కరరావు వివరించారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో శోభాయాత్ర



**ఆమనగల్లు, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారి పై శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, కౌన్సిలర్లు, విజయ్ కృష్ణ, విక్రమ్ రెడ్డి, బీజేపీ నాయకులు శ్రీకాంత్ సింగ్,ఏబీవీపీ నాయకులు లండం మల్లేష్, గోరటి భరత్, కొట్ర సురేష్, మోక్తల సాయి, చెన్నంచెట్టి మల్లేష్, సుమన్ నాయక్, తరుణ్, శివ, సాయి, శంకర్, బాద్రు నాయక్, శివ, పూర్వ నాయకులు శ్రీను, వడ్డే రాజు, నాగిళ్ళ లక్ష్మణ్, వారికుప్పల శ్రీను, హిందూ శిరి, శ్రీకాంత్ యాదవ్, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**కడ్తాల్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలోని చల్లపల్లి గ్రామపంచాయతీలో గుర్క శ్రీకాంత్ సహకారంతో, గుర్క మల్లేష్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన (సిపిఎల్-5) ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని చల్ల సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, కడ్తాల్ మండలాన్ని జిల్లాకే గర్వకారణంగా నిలిపేవిధంగా క్రికెట్ టోర్నమెంట్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని, రాజకీయ నాయకులు మరియు ప్రభుత్వమూ విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రిడలను విజయవంతంగా నిర్వహించడం సంతోషకరమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని నిర్వాహకులను ఆయన సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ నరేందర్, గుట్కా శ్రీశైలం, మలే యాదయ్య, ప్రవీణ్ గౌడ్, రాము మహేందర్, పెద్దమొని శ్రీనివాస్, నారాయణ రెడ్డి, కణం శివ, తుప్పరి శివ, క్రీడాకారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు ముందస్తు అరెస్ట్



**ఎల్బీనగర్ జనవరి 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఇయర్ ఆఫీస్ పై యూత్ కాంగ్రెస్ నాయకులు ఖండిస్తూ విఆర్ఎస్ నిరసన పిలుపునిచ్చింది... బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీంతో వనస్థలిపురం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తాను పోలీసులు ముందస్తు చూసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎన్ ఎస్ యు కార్యకర్తలు దాడి చేయడం ఆమానుష్య చర్య అని అన్నారు . బి ఆర్ ఎస్ నాయకులు సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను మభ్య పెట్టడానికి ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందని ఎద్దేవా చేశారు . ప్రతిపక్ష పార్టీలపై దిగుతూ మల్లి ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయించే ఏకైక మన తెలంగాణ రాష్ట్రంలో ఉందని అన్నారు.... ఇప్పటికైనా పట్టుకుని రెచ్చగొట్టే దాడులు చేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి సిద్ధ చూపించాలని ప్రభుత్వానికి వనస్థలిపురం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల్ రవికుమార్ గుప్తా సూచించారు.

# స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు యువతకు స్ఫూర్తి

– ఎర్రోళ్ల రాఘవేందర్



**కద్దాల్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక మరియు వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, వృద్ధులకు, పిల్లలకు పండ్లు, స్వీట్లు పంచి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద యూత్ కు స్ఫూర్తి ప్రదాత అని, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని యువతకు దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కద్దాల్ మండల మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కద్దాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిచ్య నాయక్, మాజీ సర్పంచ్ శంకర్, రామ్ చందర్ నాయక్, రాయి కంటి బిక్షపతి, కుమార్ గౌడ్, దోనదుల మహేష్, మాన్యా నాయక్, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధవులు, క్యామ మహేష్, చిప్ప రాజు, చెన్నమోని కృష్ణ, కేశని బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, కారుకొండ మహేశ్వర్, గండికోట శేఖర్, నాగార్జున, దుడ్డు నాగరాజు, గంజి చంద్రశేఖర్, వరికుప్పల మహేష్, భరత్ యాదవ్, మురళి, వేణు, భాస్కర్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు



**కద్దాల్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కద్దాల్ మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామపంచాయతీలోని పప్పుగుడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కద్దాల మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో, లేబర్ కార్డు కలిగిన వారికి తెలంగాణ భవనం మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సహకారంతో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మరియు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా సురేందర్ రెడ్డి చేతుల మీదుగా 12 రకాల హెల్త్ రిపోర్ట్ లను కార్మికులకు అందజేశారు. చల్లా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కార్మికుల కోసం ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేస్తూ, కార్మిక వర్గాన్ని ఆపదలో ఆదుకుంటూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు ఉచిత ఆరోగ్య క్యాంప్స్ నిర్వహించడం సంతోషకరమని, లేబర్ కార్డు ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి కృష్ణయ్య, గార్ల రాములు, మాదగారి జంగయ్య, పోతుగంటి యాదయ్య, పోతుగంటి చెన్నమ్మ, రాములమ్మ, మౌని లక్ష్మి, పూజ, రాధిక, లక్ష్మమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్లను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**కద్దాల్, జనవరి 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

సంక్రాంతి సందర్భంగా కద్దాల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్లను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కద్దాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా గడ్డమీద తండా గ్రామపంచాయతీలో చినావత్ లక్ష్మణ్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోరుసకొండ తండాలో సభావట్ చందులాల్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తదుపరి గోవిందపల్లి తండాలో గోవిందపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, చ త్రు నాయక్ , పాండు, మాజీ ఉపసర్పంచ్ రమణ, శారద పాండు , నాయకులు రమేష్ ,రాందాస్ , రాజా, సోమల, శివరాం ,బన్సీ, సైలాల్, మన్య , మహేష్, లక్ష్మణ్ , రవి ,మల్లేష్, బాల గోపాల్, రాజేందర్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన బటర్ఫ్లై సిటీ చైర్మన్ శేషగిరిరావు



**కద్దాల్,జనవరి 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కద్దాల్ పట్టణ సమీపంలో ఉన్న ఫార్చ్యూన్ బటర్ఫ్లై సిటీలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహాన్ని ఫార్చ్యూన్ బటర్ఫ్లై సిటీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శేషగిరిరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశానికి ఎంతో సేవ చేశారని దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి అని వారు అన్నారు. యువతకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు అన్న స్వామి వివేకానంద. ఆత్మవిశ్వాసం, కర్తవ్య నిబద్ధత, పరోపకారం అనే పదాలకు నిలువెత్తు రూపం స్వామి వివేకానంద అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్, ఫార్చ్యూన్ బటర్ఫ్లై స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– తల్లోజు ఆచారి



**ఆమనగల్లు, జనవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి మరియు నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్ ను బీజేపీ పార్టీ ఘనంగా సత్కరించింది. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, నూతనంగా ఎన్నికైన ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు మరియు నాగర్ కర్నూల్ కౌన్సిల్ మెంబర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, బీజేపీ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గ ప్రసాద్, నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, బీజేవైఎం కో కన్వీనర్ రవిరాథాడ్, శేఖర్, జంగం వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

–మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...

**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) /సంగెం** కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం చింతలపల్లి, మొండ్రాయి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బానోతు స్వామి, కడ్దూరి భద్రయ్య,చాతాళ్ళ జనార్ధన్, పరికి వెంకటయ్య కుటుంబాలను పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారంగపాణి, మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం మాదిగ మేధావుల వేదిక మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేధావుల సంఘీభావ సభ...

-ముఖ్యమంత్రి కి మేధావుల లేఖ ...




**హైదరాబాద్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

భారతదేశంలో నిచ్చెనమెట్ల కులవ్యవస్థ అనేక అంతరాలను సృష్టించింది. ఈ అంతరాలు సామాజికార్థిక, రాజకీయ రంగాలలో ప్రభావం చూపుతున్నాయి. కనుక పీడనకు గురయ్యే సామాజిక సమూహాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని మన రాజ్యాంగ నిర్మాతలు రిజర్వేషన్ అనే భావనను రూపొందించారు. కానీ,75 ఏళ్లుగా అమలవుతున్న రిజర్వేషన్ ఫలాలు అట్టడుగు వర్గాలకి అందటంలో అనేక పరిమితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు కూడా ఎస్సీ కులాలన్నింటికి సమానంగా అందలేదు. గత పాలకుల ఉదాసీనత ఈ అసమానతలు పెరగటానికి కారణం అయింది. ఈ అసమానతలు తొలిగిపోవడానికి, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా ఎం ఆర్ పి ఎస్ సుదీర్ఘ పోరాటం చేస్తుంది. ఈ క్రమంలో గత సంవత్సరం ఆగస్టు 1, 2024న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ విషయాన్ని పరిశీలించి. సుప్రీం కోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఇందులో భారత రాజ్యాంగంలోని 341ఆర్టికల్ను అధ్యయనం చేస్తూ, ఎస్సీ రిజర్వేషన్ను వర్గీకరించి, అందరికీ సమన్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉందని తేల్చి చెప్పింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషను వర్గీకరించడానికి ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది.ఈ సందర్భంగా వర్గీకరణ ద్వారానే ఆర్టికల్ 14,15,16 ఉద్దేశ్యం నెరవేరుతుందని కోర్టు అభిప్రాయపడింది.. తీర్పు వెలువడిన రోజే నిండు అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను అమలు చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటన



చేయటం వలన సామాజిక న్యాయం కోరుకునే వారందరు సంతోషపడ్డారు. ఆ వెనువెంటనే వర్గీకరణ అంశం మీద మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమీషన్ను ఏర్పాటు చేయటం వలన వర్గీకరణ ప్రక్రియ వేగవంతం కావడానికి దోహదపడింది. కమీషన్ రిపోర్టు తయారు కావడానికి, అమలు చేయడానికి ఉన్న శాసన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మేము అభిప్రాయపడుతున్నాం. సమాజంలో పీడిత కులాల మధ్య ఒక అంశంపై వైరుధ్యల ఏర్పడినప్పుడు న్యాయం వైపు నిలబడడం మేధావులుగా మా బాధ్యతగా భావించి ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాం. ఈ సమస్యను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని మేము భావిస్తున్నాం. మాదిగ సమూహం తమ భవిష్యత్తు గురించి ఆందోళనలో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడటం బుద్ధి జీవుల బాధ్యత కనుక అన్ని సామాజిక సమూహాల కలయికతో, సంఘీభావంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఈ మేధావుల సభ వేదిక నుంచి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియను పూర్తిచేసి, సామాజిక న్యాయ సాధనకు కృషి చేయాలని మిమ్మల్ని కోరుతున్నాం. ఈ సమావేశంలో ప్రొ.జి.హరగోపాల్, జస్టిస్ చంద్రకుమార్, ప్రొ.కోదండరాం, డా.జయ ప్రకాశ్ నారాయణ్, దేశపతి శ్రీనివాస్, ప్రొ.కె.నాగేశ్వర్, తీన్మార్ మల్లన్న, డా.కె.శ్రీనివాస్, డా.నందిని సిధారెడ్డి, విమలక్క ప్రొ.సూరేపల్లి సుజాత, ప్రొ.భంగ్యా భూక్య, ప్రొ.ఈసం నారాయణ, బూరం అభినవ్, గజవెల్లి ఈశ్వర్, డా.ఆరెపల్లి రాజేందర్, డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు క్రీడాకారుల మధ్య స్ఫూర్తి ని నింపుతాయి

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా షా క్రికెట్ కప్ -2025 ప్రారంభం

**షాద్ నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణం లోని మినీ స్టేడియంలో షా క్రికెట్ కప్ -2025 టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిడల వల్ల శరీరక దారుడ్యం తొ పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. క్రిడల వల్ల క్రీడాకారుల మధ్య సన్నిహిత్యం పెరుగుతుందని చెడు అలవాట్ల కు దూరంగా ఉంటారని అన్నారు. యువత చెడు మార్గాల్లో పోకుండా క్రీడలు దోహద పడుతాయని అన్నారు. తెలంగాణ లో ఎన్నో యూనివర్సిటీ లలో



ఖేలో ఇండియా పేరుతో క్రీడలు నడుస్తున్నాయని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో క్రిడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఇందులో భాగంగా కొందుర్గు మండలం లో స్టేడియం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అలాగే షాద్ నగర్ మినీ స్టేడియం కు ముఖ్యమంత్రి తో మాట్లాడి 2 కోట్ల 75 లక్షలు మంజూరు చేశామని అన్నారు. ఈ సందర్భంగా షా క్రికెట్ కప్ -2025 టోర్నమెంట్ స్పాన్సర్ ఎండి.బషీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కృష్ణారెడ్డి, శివశంకర్ గౌడ్,తిరుపతి రెడ్డి, సర్వర్ పాషా, బాలరాజ్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,డంగు శ్రీనివాస్, మొహమ్మద్ ఇబ్రహీం,మహబూబ్, నవీన్, ముబారక్ అలీ ఖాన్, ఖదిర్, బచ్చలి నరేష్, హైదర్ గోరి, అలీం సకిబ్, కట్ట వెంకటేష్,గంగా,షాద్ నగర్ క్రికెట్ క్లబ్ ఆర్గనైజర్స్ రవితేజ్, కబీర్, మొహమ్మద్, మతిన్, ఏజాజ్ శ్రీను మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# యువకులు, విద్యార్థులు సన్మార్గం లో నడవాలి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్,జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల్ మండలంలోని గడ్డమీద తండా గ్రామపంచాయతీలో లక్ష్మణ్ నాయక్ గారి జ్ఞాపకార్థం సందర్భంగా (జీపీటీ.7) గడ్డమీద తండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాజీ జడ్పీటీసీ జరుపుల దశరథ్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యువత ఆటలతో పాటు విద్య ఉద్యోగ ఉపాధి కల్పనకు ముందుకెళ్ళాలన్నారు చెడు వ్యాసనాలకు లోను కాకుండా సత్ప్రవర్తన తో క్రమశిక్షణ తో తమ తమ భవిషత్ ను తీర్చిదిద్దుకోవాలని కోరారు సంక్రాంతి సందర్భంగా గ్రామీణ యువత క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆటలు శరీరక దృఢతవ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుంది అని గ్రామాల్లో జరిగే ప్రేమియర్ లీగ్ క్రికెట్ టోర్మమెంట్ ల ద్వారా ప్రతిభ గల యువ ఆటగాళ్లు బయటకు వస్తారని ఆయా గ్రామ పెద్దలు ఆటలకు సహకరించాలని కొరారు అలాగే ఎలాంటి ఘర్షణలు జరగకుండా టోర్నమెంట్ నిర్వాహకులు విజయవంతంగా టోర్నమెంట్ను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండు నాయక్ హీరాసింగ్ నాయక్,రమణ,రమేష్,బన్సీలాల్ ,తులసిరామ్,రాందాస్ నాయక్,రవి నాయక్, దశరథ్, కిషన్,రాజా,మాదా,సోమ్లా,శ్రీను ,మల్లేష్,సురేష్, సాయి, శ్రీను క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...



**హైదరాబాద్ జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమము దిగ్విజయంగా జరపడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర పరిధిలో వైద్య ఉద్యోగుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి చేస్తున్న కృషి మరియు కార్యక్రమాలపై ఎమ్మెల్యే సంతృప్తిని వ్యక్తపరిచారు. మహిళా ఉద్యోగులు ఆరోగ్య శాఖ రక్షణకు ఈ యూనియన్ కంకణ బద్ధులై ఉన్నదని ప్రశంసించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఉన్నారని సాయి రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు రాజశేఖర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్లయ్య, మరియు కోశాధికారి రామచంద్రయ్య, హైదరాబాద్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీనివాసులు కార్యక్రమంలో పాల్గొని డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరపడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు...

పాల్గొన్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్..



**అంబర్పేట్, జనవరి 12(నీలగిరి ఎక్స్(ప్రెస్)**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో కార్యక్రమాలు జరిగాయి. బర్కత్‌పుర లోని బిజెపి కార్యాలయంలో అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన నల్లకుంట, గోల్నాక, జైస్వాల్ గార్డెన్ భాజపా నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్‌తో పాటు కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నాయకులు అజయ్ కుమార్, శ్యామ్ రాజ్, జి.ఆనంద్ గౌడ్, కర్నె, మధు సుధాంశు, రవీందర్ గౌడ్, సునీల్, గణేష్, బిట్టు, బాలు, సుధాకర్, చారి, బీజేవైఎం, శ్రీకాంత్, యశ్వంత్, నాగభూషణం చారి, మోహన్, హిందూ వాహిని ప్రవీణ్ స్వామి మరియు సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.

# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన దేశినేని పండిత్ రావు

**వంగూరు, జనవరి 12 (నీలగిరి ఎక్స్(ప్రెస్):**



వంగూరు మండలంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు, వంగూరు మండల ప్రజలకు మరియు రైతులకు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశినేని పండిత్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశినేని పండిత్ రావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే "క్రాంతి" అని అర్థం, ఈ పండుగను రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఆనందోత్సవాలతో జరుపుకుంటారని తెలిపారు. చిన్న, పెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తూ, సంతోషంగా ఈ పండుగను జరుపుకుంటారని చెప్పారు. సంక్రాంతి పండుగ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎంతో ప్రాముఖ్యత గల పండుగ అని, ఈ పండుగ పల్లె ప్రజలందరినీ సంతోషంతో నింపుతుందని ఆయన వివరించారు. వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ, జనవరి 12 (నీలగిరి ఎక్స్(ప్రెస్)**



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వెల్దండ మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే "క్రాంతి" అని అర్థం అని, సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశికి ప్రయాణం చేసే సమయంలో ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. ఉత్తరాయణంలో సూర్యుని గమన మార్పు వల్ల వాతావరణం మారి మంచి పంటలు, మంచి ఫలితాలు లభిస్తాయని, సంక్రాంతి పండుగకు ఈ మార్పు సూచన అని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని, మూడు రోజులు పాటు పతంగులు ఎగురవేస్తూ, ఆనందంతో గడుపుతారని మట్ట వెంకటయ్య గౌడ్ వివరించారు. ఈ పండుగ సందర్భం ప్రజలకు సంతోషం, సమృద్ధి నింపుతుందని, చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# మచ్చలేని రాజకీయాలకు నిదర్శనం డాక్టర్ మంద జగన్నాధం

- ఎంగలి ప్రసాద్



**ఆమనగల్లు, జనవరి 12 (నీలగిరి ఎక్స్(ప్రెస్)**

పార్లమెంట్ సభ్యులుగా, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా మచ్చలేని రాజకీయాలు చేసిన డాక్టర్ మంద జగన్నాధం భౌతికంగా మననుండి దూరమవ్వడం దురదృష్టకరం. డాక్టర్ మంద జగన్నాధం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకుంటూ, డాక్టర్ మంద మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నట్టు ఐఎన్టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగిలి ప్రసాద్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఈ రోజు నాగర్ కర్నూల్ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క వెళ్తున్న సందర్భంగా కేశంపేట్ రోడ్ బైపాస్ ముఖ్య కూడలిలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

# గాయత్రీ హిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...




**ఫిలింనగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సంక్రాంతి పండుగ సందర్భంగా గాయత్రీ హిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ముగ్గుల పోటీలు జరిగాయి.ఈ పోటీలలో 153 మంది మహిళలు పాల్గొన్నారు, సంక్షేమ న్యాయనిర్ణేతల కమిటీ, సంక్రాంతి పండుగ 14న బహుమతుల 1,2,3వ పోటీదారులను ఎంపిక చేశారు. బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని అతి త్వరలో నిర్వహించనున్నారు. రంగోలి ఎంపిక కార్యక్రమాల ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దానం నాగేందర్ గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడి నర్సింగరావు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, మహిళా సంక్షేమ కమిటీ సభ్యులు వాణి రాఘవులు, వెంకటేష్

# బొల్లిగుట్ట తండాని గ్రామపంచాయతీగా చేయవ చేయవద్దు

- నంది వనపర్తి గ్రామపంచాయతీని యధావిధిగా కొనసాగించాలి ....

-సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి...



**యాచారం, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలవడం జరిగింది. నందివనపర్తి అనుబంధ గ్రామమైన బొల్లిగుట్ట తండాని సపరేట్ గ్రామపంచాయతీగా చేయవద్దని పాత గ్రామ పంచాయతీగా నే ఉండాలని చెప్పడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే రంగారెడ్డి సానుకూలత వ్యక్తం చేయడం జరిగింది. పలు అభివృద్ధి పనులపై చర్చించగా ఖచ్చితంగా చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రె శ్రీశైలం, జనరల్ సెక్రటరీ సాజిద్, ఎస్సీ సెల్ ప్రసిడెంట్ ముచర్ల యాదగిరి, యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ ప్రశాంత్, ముక్తాల శివ గౌడ్, సభవట్ హరి, చంద్రు, సరియా, జన్య, శంకర్ రాములు, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్కపల్లిలో ముగ్గుల పోటీ – మహిళల సృజనాత్మకతకు వేదిక



**ఆర్కపల్లి, జనవరి 12 (నీలగిరి ఎక్స్ప్రెస్**
ఆర్కపల్లి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు సాయంత్రం 6:30 గంటలకు ముగ్గుల పోటీ వేడుక ఘనంగా జరుగనుంది. రామదండు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం మహిళామూర్తుల సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతి మహిళకు స్నాక్స్ మరియు కూల్ డ్రింక్స్ అందించడంతో పాటు, విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను ప్రదర్శించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రముఖులు మరియు సామాజిక కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆకుతోట నరసింహులు (మౌనిక టావెల్స్ & ట్రాన్స్‌పోర్ట్), పంద్రపగడ రవీందర్ రావు (గ్రామ పెద్దలు), దండు నరేష్ (సామాజిక కార్యకర్త), కదారి రామచంద్రారెడ్డి (సనాతన ధర్మ ప్రచారకర్త) వంటి గ్రామ పెద్దలు మరియు సీనియర్లు ఈ కార్యక్రమానికి సహకారం అందించడం విశేషం. ఈ వేడుకను దండు శ్రీనివాస్, ఆకుతోట జగన్, మరియు హిందూ సంఘాల సమన్వయంతో నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీరాజ్ సెక్రటరీ, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మరియు మాడ్గుల పోలీస్ శాఖ వారి సహకారంతో ఈ వేడుక విజయవంతం చేస్తామని,గ్రామ ప్రజలందరూ ఈ వేడుకకు హాజరై మహిళామూర్తులకు మద్దతుగా నిలవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహా కుంభమేళాకు వేళాయె!



**హైదరాబాద్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచంలోనే అతిపెద్ద హిందు ఉత్సవం మహాకుంభమేళకు వేళయింది, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే మహత్తర సమ్మేళనం సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి, రేపటి నుంచి ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా ప్రారంభమవుతుంది . ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే రైళ్లు, బస్సులు, ఫ్లైట్ బుకింగ్స్ ఫుల్ అయ్యాయి. 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళా కోసం దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు తరలివస్తారని భావిస్తున్నారు. కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా ఉంది. కుంభ మేళా పర్వదినాల్లో ఉత్తరప్రదేశ్‌కు రూ. 2 లక్షల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని యూపీ సీఎం ప్రకటించారు. పన్నెండు పుష్కరాలకు వచ్చే మహాకుంభమేళా కావడంతో అత్యంత వైభ వంగా జరపాలని.. భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. కుంభమేళా సందర్భంగా అఘోరాలు ప్రయాగ్‌రాజ్ చేరుకుంటున్నారు. ప్రయాగరాజ్ వీధుల్లో నాట్యాలు చేస్తూ భక్తులను ఉత్తేజపరుస్తున్నారు. మరోవైపు కుంభమేళాకు రకరకాల బాబాలు వస్తున్నారు. అందరి కన్నా ఇక్కడ కనిపిస్తున్న రుద్రాక్ష బాబా హైలైట్‌గా నిలుస్తున్నారు. 11వేల రుద్రాక్షలతో ఆయన అలంకరణ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మొత్తం 30కేజీల బరువున్న ఈ అలంకారంతోనే రుద్రాక్ష బాబా దర్శనమిస్తారు. ఆయన దగ్గర రుద్రాక్షను తీసుకుంటే అంతా మంచే జరుగుతుందని భక్తుల నమ్మకం.

# ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలుగా మళ్లీ శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్...







**అంబర్పేట్, జనవరి 12, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా రెండవసారి నియామక పత్రం శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ అందుకున్నారు.
రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు అధ్యక్షతన, మహిళా కాంగ్రెస్ నూతన కార్య వర్గాన్ని నియమించడం జరిగింది. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన మహిళ మెంబర్షిప్ ఆధారంతో, జిల్లా అధ్యక్షులకు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, మరియు కార్యదర్శులకు నియామక పత్రాలను సునీత రావు అందించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన పాత్ర వహించింది అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు తో పాటు, అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు జిల్లా కమిటీ సభ్యులు మహిళా కార్యకర్తలు అందరూ కూడా ఎంతో కృషి చేశారు. అదేవిధంగా ఇకపై రాబోయే కాలంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంకా రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తుందని అన్నారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలను రెండవసారి అప్పగించినందుకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలాంబ కు మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు కు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అని తెలిపారు.

# తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడిచేసిన నిందితులపై ఎస్ సి, ఎస్ టి అత్యాచారాల చట్టం కింద నాన్ బెయిలేబుల్ కేసు





-రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో సంఘాల డిమాండ్!!శ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై అయ్యప్ప మాల ధరించిన మతోన్మాద శక్తులు శక్తులు చేసిన దాడికి వ్యతిరేకంగా 12 జనవరి 2025 నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డికొమురయ్య హాల్ లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులతో ఏమాత్రం సంబంధం లేకుండా సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు రాములు గారిపై భౌతిక దాడి జరపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడింది .కొట్టిన తర్వాత జైశ్రీరామ్ అని నినాదాలు ఇస్తూ హెచ్చరికలు చేస్తూ పాఠశాల నుండి వెళ్లిపోయి తిరిగి రాములు మీదనే విశ్వహిందూ పరిషత్ కేసులు పెడుతున్నారంటే మతోన్మాద శక్తులు ఎంత పథకం ప్రకారం దాడులు జరిపి తప్పించుకొని విక్టిమ్స్ ని నిందితులుగా చేస్తున్నారనేది స్పష్టంగా తెలుస్తుంది. ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించబడ్డాయి. తుక్కుగుడా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో కళాశాలలో విశ్వవిద్యాలయాల్లో జనవరి 20 వ తేదీన సమావేశాలు జరిపి మతోన్మాద శక్తుల జోక్యాన్ని వ్యతిరేకిస్తూ, ఖండిస్తూ బ్లాకు బాడ్జెస్ ధరించాలి. మండల జిల్లా,రాష్ట్ర స్థాయిలలో మతోన్మాద శక్తుల జోక్యం ఆపడానికి ఆఫీసర్లు టీచర్స్ పౌర సమాజ వ్యక్తులతో ప్రభుత్వమే కమిటీలు వేయాలి. మతాలకు సంబంధించిన విగ్రహాలు, గుర్తులు, డ్రెస్సులు విద్యాసంస్థలలో నిషేదిన్చాలి. మత సంబంధమైన ఏ కార్యక్రమాలు ఏర్పాటు చేయకూడదు. విద్యాసంస్థలలో టీచర్స్ మధ్య గాని,విద్యార్థుల మధ్య గాని కుల వివక్ష, కుల దురహంకారం, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలి. ఈ విషయాల మీద ముఖ్యమంత్రిని, డిజిపి, షెడ్యూల్డ్ కాస్ట్ కమిషన్ ను కలిసి మెమొరాండములను ఇవ్వాలి. అప్పటికి నిందితులపై నాన్బెయిలబుల్ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకోకపోతే, మతసామరస్య కమిటీలు వేయకపోతే చలో తుక్కుగూడ, జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు, రాష్ట్రవ్యాప్త ధర్నా జరపాలి. ఈ సమావేశంలో పాల్గొన్న సంఘాలు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, యుటిఎఫ్, టిపిటిఎఫ్, పిఆర్టియు, డిటిఎఫ్, డిపిఎఫ్, బిటిఎఫ్, హెడ్మాస్టర్ అసోసియేషన్, గురుకుల జేఏసీ పిడిఎస్ యు, పి వై ఎల్ హక్కుల సంఘం, ప్రొ.హరగోపాల్, ప్రొ.లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, కిష్టప్ప, విష్ణు న్యాయవాది ప్రొ.నాగేశ్వరరావు, ప్రాధానోపాధ్యాయులు రాములు, అనిల్ కుమార్, సోమయ్య, శ్రీపాల్ రెడ్డి, వెంకన్న, నన్నెబోయిన తిరుపతి, లింగారెడ్డి, యాదగిరి, వెంకట్ , శంకర్, అశోక్ కుమార్, మహేష్, రామకృష్ణ , విజయ్, ప్రదీప్, రఘునందన్, మామిడి నారాయణ, లక్ష్మణ్ సింగ్ , రాజయ్య, కిషన్ రావు, దామోదర్ తదితరులు పాల్గొని ఈ తీర్మానాలను ఆమోదించారు.

# షాద్ నగర్ ముఖ్య కూడలిలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

-భారతీయ సనాతన ధర్మం ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తాపసి స్వామి వివేకానంద

-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిజెపి బీజేవైఎం ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణం ముఖ్య కూడలిలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, ప్యాట అశోక్ ,చెట్ల వెంకటేష్ ,మఠం ఋషికేష్ ,హరి భూషణ్ , యువమోర్చ నాయకులు పుట్నాల సాయి కుమార్ ,జె నర్సింహా, శ్రీనివాస్ చారి,బాల్ రెడ్డి , కుడుముల బాలరాజు , మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి వివేకానందునిదని అన్నారు. అదేవిదంగా యువత పై వివేకానందునికి అపారమైన నమ్మకం ఉందని,యువత దేశం కోసం సనాతన ధర్మం కోసం పాటు పడాలని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి ఏదైతే ఉందో ఉక్కు నరాలు ఇనుప కండరాలు వజ్ర సంకల్పం ఉన్న వంద మంది యువకులను ఇస్తే ఈ దేశ స్వరూపన్నే మారుస్తా అని అన్నారో, ఆ దిశగా యువత దుష్పారిణామాలకు పాల్పడకుండా దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ సూచించారు. ఆయన జీవిత కాలం 35 సంవత్సరాలు మాత్రమే అయినా, యువత కు ఆయన అందించిన స్ఫూర్తి ఇంకా వెయ్యి సంవత్సరాలకు కూడా మరువలేనిదని అన్నారు. మన ప్రియతమ నాయకులు శ్రీ నరేంద్ర మోడీ వివేకానందుని ఆశయాల కోసం పాలన కొనసాగుతున్నారని, దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దుతున్నారని,యువత కూడా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ కోసం కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాసోజు శివ, గట్టొజు విజయ్ కుమార్ , శ్యామ్ సుందర్,శ్రీనాథ్ ,వన్నాడ శివ తదితరులు పాల్గొన్నారు.

# పరోపకారమైన జీవితమే ఆయనను మహాత్ముడిగా నిలబెట్టింది

-యువత సక్రమమైన మార్గంలో ఉండకపోతే దేశాభివృద్ధి తిరోగమనమే గంగవరం రామకృష్ణా రెడ్డి



వనపర్తి, జనవరి 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్) : జీవితాంతము పరోపకారమైన విధానాలను అవలంబించినందుకు స్వామి వివేకానంద ఒక గొప్ప మహాత్ముడుగా మహర్షిగా పేరు గాన్చాడని, యువత సన్మార్గంలో ఉండకపోతే ఎంత అభివృద్ధి సాధించిన భవిష్యత్తులో తిరోగమనమే అని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారము స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా యువతకు అయన శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వామి వివేకా నంద యువతకు ఒక ఆదర్శప్రాయుడిగా హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటాడని యువత ఆయన మార్గాలను పాటిస్తే భారతదేశ, ప్రపంచ దేశాలలో ముందుంటుందని, కానీ నేడు యువత ఆయన ఆలోచనలకు భిన్నంగా ప్రవర్తిస్తుందని యువత సక్రమమైన మార్గంలో ఉండకపోతే దేశం ఎంత పురోభివృద్ధి సాధించిన తిరోగమనమే కావున మహనీయుల జన్మదిన వర్ధంతిలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి ప్రజలు, యువత,నాయకులు,విద్యార్థులు గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని దేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడానికి అడుగులు వేయించే విధంగాప్రభుత్వలు ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.

# కల్వకుర్తిలో లారీ ప్రమాదం - వ్యక్తి దుర్మరణం



కల్వకుర్తి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) కల్వకుర్తి పట్టణంలో అర్ధరాత్రి సమయంలో జరిగిన లారీ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందారు. సిల్వర్ జూబ్లీ క్లబ్ ఎదురుగా చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో, కోదాడ నుండి జడ్చర్ల వైపు వెళ్తున్న లారీ శ్రీనివాసులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో నాగరాజు అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పద్మశాలి సంఘం సంబరాలు సంక్రాంతి ముగ్గులు..

-పద్మశాలి భవనంలో మహిళా కమిటి అధ్యక్షురాలు బాస వరలక్ష్మీ అధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

-ఉత్సాహంగా పాల్గొన్న 53 మంది పద్మశాలి మహిళలు



షాద్ నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) షాద్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట జనార్ధన్ సహకారంతో పద్మశాలి మహిళా కమిటీ అధ్యక్షురాలు బాస వరలక్ష్మీ ఆద్వర్యంలో షాద్ నగర్ పద్మశాలి సంఘంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పద్మశాలి భవనంలో 53 పద్మశాలి మహిళలు తెలుగు సంప్ర దాయాలు ఉట్టిపడేలా పద్మశాలి మహిళలు ముగ్గులతో అలరించారు. షాద్ నగర్ పద్మశాలి మహిళా కమిటీ "పద్మశాలి సంఘం సంబరాలు - సంక్రాంతి ముగ్గులు" సంబరాల్లో భాగంగా రంగవల్లిక పేరిట ఆదివారం నిర్వహించిన రంగవల్లుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో షాద్ నగర్ నియోజకవర్గంలోనీ 53 మంది పద్మశాలి మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారంతా వేసిన రంగవల్లులు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబిం బించడంతోపాటు అమితంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండగ విశిష్టత తెలిపేలా పలువురు ముగ్గులను తీర్చిదిద్దారు. అనంతరం విజేతలకు న్యాయనిర్ణేతలు బహుమతులు అందజేసి అభినందించారు. పోటీల్లో ప్రథమ బహుమతి పులిపాటి సుమలత కు దాత సద్గురు బట్టల షాపు యజమాని దేవులపల్లి ఆనంద్ గారి సహకారంతో, ద్వితీయ బహుమతి పులిజాల మౌనిక గారికి దాత గుత్తి ఆంజనేయులు గారి సహకారంతో, తృతీయ బహుమతి ఇష్ణగారీ నవనీత గారికి దాత కోట సురేష్ గారి సహకారంతో, నాల్గవ బహుమతి మునగపాటి ఐశ్వర్య గారికి దాత దాస శ్రీలత రమేష్ దంపతుల సహకారంతో, పాల్గొన్న ప్రతి మహిళకు కాన్సిలేషన్ బహుమతులు దాత సిలివేరి సుగుణ సిలివేరి భిక్షపతి దంపతుల గార్ల సహకారంతో వరుసగా బహుమతులను అందజేశారు. భోజన వసతి ఫరూక్ నగర్ దేవుని బాలకృష్ణ గారు ఏర్పాటు చేయగా, ఐస్క్రీమ్ ను పల్లాటి సంధ్య పల్లాటీ విజయ్ దంపతులు సహకారంతో, నీళ్ళ దాత పల్లాటీ మమత పూర్ణచంధర్ దంపతుల సహకారంతో సమకూర్చారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ముగ్గుల కమిటీ సభ్యులు దాస రమేష్, వర్కల బాలు, సాక రాములు, భువనగిరి భాస్కర్, ఇస్నగారి బాలాజీ, గార్లకు సంఘం అద్యక్షులు కోట జనార్ధన్ మరియు మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి గార్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు కోట జనార్ధన్, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మీ, న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నారని రాఖీ, ప్రైవేట్ ఉపాధ్యాయురాలు వర్కల లక్ష్మి దేవి, ఇంజమూరి వసంత, కో ఆప్షన్ మెంబర్ మరియు షాద్ నగర్ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గ కిషోర్, ప్రధాన కార్యదర్శి చెన్న బాలరాజు, ఉపాధ్యక్షురాలు పోతు ప్రసన్న లక్ష్మీ, ఉపాధ్యక్షులు సిలివేరీ భిక్షపతి, న్యాయవాది ఇంజమూరి నర్సింలు, మాజీ అధ్యక్షులు పులిపాటి నర్సింలు, పాలది నరహరి, కోట రంగయ్య, బాస రాజేందర్, వార్కల శ్రీనివాస్, పాలది ఆంజనేయులు, ఇష్ణగారి రామస్వామి, భువనగిరి భాస్కర్, ఎంజాల నరేందర్, ఐశ్నగారి హరిబాబు, దాస రమేష్, వర్కల బాలు, చెరుకు కిరణ్, ఇశ్నగారీ బాలాజీ, సాక రాములు, పల్లా టీ లక్ష్మీనారాయణ, ఇష్నగారీ శ్రీనివాస్, ఇస్నగరి అంజయ్య దాస శ్రీలత, భాగ్యరేఖ, రుద్ర యామిని, దాస వసంత, ఇస్నగారి శోభ, ఐశ్నగారీ మౌనిక, చెరుకు జయమ్మ, భువనగిరి కావ్య, తాడూరి విజయ లక్ష్మీ, పాలదీ గీత, మునపాటి లక్ష్మీ, ఇస్నగారి నవనీత, మరియు మంచి ఇస్మగారి పూర్ణ, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# యువత క్రీడారంగంలో రాణించాలి

-కొందుర్గ్ ప్రీమియర్ లీగ్ లో బీఆర్ఎస్ యువనాయకులు వై. మురలీకృష్ణ యాదవ్



కొందుర్గు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) కొందుర్గు మండల కేంద్రంలోని మైసమ్మ గుడి ప్రక్కన పెరుమళ్ళ బ్రదర్స్ గ్రౌండ్స్ ఆవరణలో జరుగుతున్న కొందుర్గ్ ప్రీమియర్ లీగ్ 5 క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్న క్రికెట్ క్రీడాకారులను ఉత్సాహపరిచిన బీఆర్ఎస్ యువనాయకులు వై. మురలీకృష్ణ యాదవ్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందుర్గు మండలము క్రీడలకు నిలయం అని ఇక్కడ అన్ని క్రీడలను అడి నేర్చుకొని పై స్థాయికి ఎదగాలని అన్నారు, అలాగే క్రీడలకు ఎల్లప్పుడూ నా సహాకారం అందిస్తానని తెలియజేశారు..ఆ తరువాత టోర్నీ నిర్వాహకులు మురలీకృష్ణ యాదవ్ ను ఘన%శీ%గా సన్మానించి మెమెంటోను అందజేయడం జరిగింది...వారితో పాటు పాల్గొన్న మాజీ మండల వైస్ ఎంపీపీ రాజేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి, పీఎ సియస్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎదిర రామకృష్ణ, రవీందర్ రెడ్డి, దర్గా రామచంద్రయ్య, గుడిసె బాలరాజు, గుర్ల గణేష్, వాసురీ, చందు, ప్రభాకర్, రఘు గౌడ్, సాయి తదితరులు ఉన్నారు.

# నల్గొండలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



నల్గొండ, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : భారతదేశ ఔన్నత్యాన్ని మరియు సనాతన ధర్మాన్ని దేశ విదేశాల్లో చాటి చెప్పిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, నిత్య చైతన్య స్ఫూర్తి శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు నల్లగొండ పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. నల్లగొండ పట్టణంలోని వివేకానంద కాలనీలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, పిల్లి రామరాజు యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వివేకానంద ఆశయాలు, ధ్యేయాలు, మరియు సందేశాలను స్మరించి, వారి చైతన్యాన్ని కీర్తించారు.

# ప్రజలను చైతన్యం చేయడంతో పాటు యువతలో దేశభక్తిని పెంపొందించిన మహనీయుడు స్వామి వివేకానంద

-ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

-షాద్ నగర్ రైతు కాలనీలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ





షాద్ నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) ప్రజలను చైతన్యం చేయడంతో పాటు యువతలో దేశభక్తిని పెంపొందించి, పోరాటపటమను నింపిన మహనీయులు శ్రీ స్వామి వివేకానంద అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం షాద్ నగర్ పట్టణం రైతు కాలనీలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. స్వామి వివేకానంద శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యుడిగా ఆధ్యాత్మికతను ప్రాచుర్యంలోకి తెచ్చారని, హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1893లో అమెరికాలోని వరల్డ్ పార్లమెంట్ ఆఫ్ రిలీజన్స్ సమావేశంలో, "సోదర, సోదరీమణులారా" అంటూ ప్రారంభించిన ఆయన ప్రసంగం ప్రపంచాన్ని ఆకట్టుకుందని, హిందూ ధర్మం, సర్వమత సమానత్వం, సాంస్కృతిక గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేయడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్ట లేనిదని అన్నారు. 1897లో రామకృష్ణ మిషన్ మరియు రామకృష్ణ మఠం స్థాపించి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవను ప్రోత్సహించారని, విద్య, వైద్య సేవలు, పేదల సహాయం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టారని చెప్పారు . భారతీయ యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావాన్ని కలిగించి, కులవ్యవస్థ వ్యతిరేకంగా, సమానత్వం కోసం పనిచేచేసిన మహనీయులని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శమూర్తి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ చింటు ప్రతాప్ రెడ్డి, మానస యాదగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, యువసత్తా లక్ష్మణ్, మామిడిపల్లి మాజీ ఎంపిటిసి మాధవి రవిందర్, బిఆర్ఎస్ నాయకులు శుక్ల వర్ధన్ రెడ్డి, శివచారి,ప్రదీప్, మల్లేష్ గౌడ్, విజయరాములు గౌడ్, రాకేష్, బాలయ్య, కార్తీక్ గౌడ్, సుధీర్, మధు మరియు యువకులు పాల్గొన్నారు.

# ఈ సంక్రాంతి నుంచి ప్రజలందరికీ మేలు జరగాలి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ రావుల



వనపర్తి, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) : సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ రావుల.చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.

# ప్రపంచ యువతను చైతన్యపర్చిన సహనశీలి స్వామి వివేకానంద

-భారత పాశ్చాత సంస్కృతిని యోగాను పరిచయం చేసింది మహాత్మా స్వామి వివేకానంద
- సింగిరెడ్డినిరంజన్ రెడ్డి

**వనపర్తి, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థయిర్యం కలిగించే ప్రసంగాలు చేసినమహనీయుడు వివేకానంద అని కొనియాడారు. విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని దుఃఖం లేని సమాజం అంటే స్వార్థం లేని సమాజాని నిర్మించడమే లక్ష్యంగా వివేకానందులు వర్తన,పరివర్తన దిశగా సమాజాని నడిపాడనిఅయనకొనియాడారు. అదేవిధంగా మన సంస్కృతిని,వేదాంతాని భారత్ వెలుపల విశ్వ వ్యాపితం చేసినలిప్రపంచ యువతను చైతన్యపర్చిన సహనశీలి స్వామి వివేకానందలి భారత పాశ్చాత సంస్కృతిని యోగాను పరిచయం చేసింది మహాత్మా స్వామి వివేకానంద సింగిరెడ్డినిరంజన్ రెడ్డి



**నీలగిరి ఎక్స్‌ప్రెస్ న్యూస్ వనపర్తి జిల్లా :** స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థయిర్యం కలిగించే ప్రసంగాలు చేసినమహనీయుడు వివేకానంద అని కొనియాడారు.
విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని దుఃఖం లేని సమాజం అంటే స్వార్థం లేని సమాజాని నిర్మించడమే లక్ష్యంగా వివేకానందులు వర్తన,పరివర్తన దిశగా సమాజాని నడిపాడనిఅయనకొనియాడారు. అదేవిధంగా మన సంస్కృతిని,వేదాంతాని భారత్ వెలుపల విశ్వ వ్యాపితం చేసిన వివేకానందుడు అనిఅయన అన్నారు
నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం.తిరుమల్,జాత్రు నాయక్,డాక్టర్. డ్యానియల్, స్టార్.రహీమ్, సూర్యవంశపుయాదరిచిట్యాల. రాము, జోహెబ్ హుస్సేన్,హేమంత ముదిరాజ్, మంద.రాము,పి.సురేష్,నాగరాజు,శివ,లక్ష్మణ్,అఖిలేం దర్,ముని తదితరులు ఉన్నారు. వివేకానందుడు అనిఅయన అన్నారు నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం.తిరుమల్,జాత్రు నాయక్,డాక్టర్.డ్యానియల్,స్టార్.రహీమ్,సూర్యవంశపు యాదరిచిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్,హేమంత ముదిరాజ్, మంద.రాము,పి. సురేష్ ,నాగరాజు, శివ,లక్ష్మణ్, అఖిలేందర్,ముని తదితరులు ఉన్నారు.

## యువతే దేశ సంపద స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు గోపీనాథ్



**వనపర్తి, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యువతే మన దేశ సంపదని యువతి యువకులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజ్ గోపీనాథ్ అన్నారు. ఆదివారం వివేకానంద 162 వ జన్మదినం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టాచ్నిసందర్శించి నివాళ్ళు అర్పించారు, యువతకు నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దృడంగా వులని దృఢమైన శరీరం కలిగినప్పుడే మనసు కూడా దృఢంగా ఉంటుందని, మనిషి ఆలోచనలే తన స్థితిని తెలియజేస్తాయని వివేకానంద స్వామి మాటలెన్నో అయన గుర్తు చేశారు.

## యువత వివేకనందను ఆదర్శంగా తీసుకోవాలి.

-బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**నల్లబెల్లి,జనవరి 12, (నీలగిరి ఎక్స్ ప్రెస్)** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో స్వామి వివేకానంద జయంతి, సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి చౌరస్తాలో మండల బిజెపి నూతన అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి తో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతకు సుస్థిర భవిష్యత్ ఉండడం కోసం స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 పేరుతో యువజన ఉత్సవాలను ప్రారంభించి ఒక లక్ష యువతను ప్రత్యక్ష రాజకీయాల్లో నిమగ్నం చేయాలని వారికోసం జాతీయ వేదికలను రూపొందిస్తున్నారని అన్నారు. వివేకానంద ఆలోచనలను, జాతీయ భావాలను యువతలో నింపి జాతి నిర్మాణంలో భాగస్వాములను చెయ్యడం కోసం నరేంద్ర మోడీ శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడుక అశోక్ గౌడ్, వెంకటేశ్వరరావు, దయాకర్, విగ్నేష్ గౌడ్ తదితర కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# సమాజానికి యువత మార్గదర్శకులవ్వాలి

-వివేకానందుడి ఆశయాలను సాధించుకోవాలి
-వనపర్తి ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

**వనపర్తి, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకనందుడు ఆశించిన ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘరెడ్డి పేర్కొన్నారు.స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని ఆయన సూచించారు.ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమన గుంట పల్లి లో ఎమ్మెల్యే మెగా రెడ్డి గారు వివేకానందుడి విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్ సభ్యులు శంకర్ ప్రసాద్,వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ, ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తన సందేశాల ద్వారా భారత జాతిని జాగృతం చేరిన ఋషి స్వామి వివేకానంద

-హిందూవాహిని నాయకులు విశ్వ ప్రసాద్ బండారు రమేష్
-దేశం కోసం సనాతన ధర్మం కోసం యువత పాటుపడాలి
-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
-హిందు వాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**షాద్ నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా హిందూ వాహిని గుడాల రమేష్ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణం పురవీధుల్లో నిర్వహించిన బైక్ ర్యాలీ లో విశ్వప్రసాద్ జీ హిందూవాహిని రాష్ట్ర సహా సంయోజాక్ ,విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు,బండారు రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, నాగుల పల్లి రోడ్ రైతు కాలనీ మరియు ఫరూక్ నగర్ లో వివేకానంద విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్యాట అశోక్,చెట్ల వెంకటేష్,మఠం ఋషికేష్ ,హరి భూషణ్,మరియు హిందు వాహిని నాయకులు గుడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా హిందూవాహిని నాయకులు విశ్వప్రసాద్ ,బండారు రమేష్ మాట్లాడుతూ**
సుసంపన్నంగా విరాజిల్లవలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంద హస్తాల్లో నలిగిపోతున్న రోజులలో, భారతీయులంతా నిరాశ నిస్పృహల చీకట్లలో బ్రతుకున్న సమయంలో సూర్యుడు సరికొత్త రూపంలో కలకత్తా లో ఉదయించాడని,



భయమంటే తెలియని కళ్ళు, తేజస్సుతో నిండిపోయిన మొఖం , గంభీరమైన గొంతు, బలిష్టమైన శరీరం, దేశ భక్తికి నిలువెత్తు రూపం ఆయనే స్వామి వివేకానంద అని అన్నారు. కుల, మత, జాతి, లింగ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఆయన ఆదర్శమని అన్నారు .ఇండియాలోని యువతకు రోల్ మోడల్ అని, భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్ధులను చెయ్యగలిగే గొప్ప వక్త అని అన్నారు. బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక 1000 సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర వేశారని అన్నారు.

**ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ**
నేటి యువత స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని,దేశం కోసం సమాజం కోసం సనాతన ధర్మం కోసం పాటు పడాలని అన్నారు.
ఈ కార్యక్రమం లో నాగిళ్ళ ప్రభాకర్ ,నాగిళ్ళ కుమార్ ,శ్రీనివాస్ చారి,పుట్నాల సాయి కుమార్ ,గట్టోజు విజయ్ కుమార్ ,శ్యామ్ సుందర్ ,శ్రీనాథ్ ,వన్నాడ శివ వివేకానంద సేవా సమితి సభ్యులు శివ శంకర్,గుండు రమేష్ ,కేశవులు ,లక్ష్మణ్ ,మహేష్ ,వెంకటేష్ , రవి ,బాలు ,కుర్వగడ్డ రవి ,గోపి కృష్ణ, శ్రీశైలం ,వెంకటేష్ ,కిరణ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.